క్లుప్తంగా

పాస్టర్లకు దుస్తులు పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం క్రిస్మస్ వేడుకల్లో ఎస్సీసీ రాష్ట్ర అధ్యక్షుడు అలవాల కరుణాకర్, హోప్ మినిస్ట్రీస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో 50 మంది పాస్టర్లకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దుస్తులు పంపిణీ చేశారు. గాదె చెన్నారావు, నాయకులు చల్లగుళ్ల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

డైరీల ఆవిష్కరణ



డైరీలను ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

మధిర: సుప్రీం కోర్టు బార్ కౌన్సిల్ సభ్యులు పి.విష్ణువర్ధనరెడ్డి రూపొందించిన 2025 సంవత్సర నూతన డైరీలను మంగళవారం మధిర కోర్టులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.పుల్లారావు ఆవిష్కరించారు. న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, దిరిశాల జగన్ మోహన్‌రావు, నంబూరి జనార్ధనరావు, చింతల గోపాల్, కట్టా పూర్ణచంద్రరావు, రమేష్, కోటా జ్ఞానేష్, నెల్లూరి రవి, సతీష్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశాలకు దరఖాస్తులు

కల్లూరు: గురుకుల పాఠశాలలో ఐదో తరగతిలో ప్రవేశానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ కనకదుర్గ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు 2025 ఫిబ్రవరి 1లోగా రూ.100 రుసుము చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. 6, 7, 8, 9 తరగతుల్లో బ్యాక్‌లాగ్ ఖాళీలకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, పరీక్ష ఫిబ్రవరి 23న ఉంటుందని పేర్కొన్నారు.

ఉపాధ్యాయురాలికి సత్కారం

సత్తుపల్లిటౌన్: గ్రంథాలయంలో చదువుకొని ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం సాధించిన పట్టణానికి చెందిన చల్లగుండ్ల పరమేశ్వరి, ఆదినారాయణ దంపతులను లైబ్రేరియన్ నక్కా మల్లికార్జునరావు ఆధ్వర్యాన మంగళవారం ఘనంగా సత్కరించారు. ఉద్యోగ సాధనకు ఆమె చేసిన కృషిని అభినందించి స్వీట్లు పంపిణీ చేశారు. పోటీ పరీక్షల అభ్యర్థులు, పాఠకులు పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే అందించాలి

కారేపల్లి: గ్రామీణ ప్రాంతాల్లో రోగులకు ఆర్‌ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, పరిధికి మించి వైద్యసేవలు చేయొద్దని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి అన్నారు. ఈ మేరకు మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆరోగ్య సేవా కార్యక్రమాల్లో గ్రామీణ వైద్యులు భాగస్వాములు కావాలన్నారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ వస్తే సమయస్ఫూర్తితో వ్యవహరించి వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి రిఫర్ చేయాలని సూచించారు.

చీరలు పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న అధికారులు

బోనకల్: మండల వ్యాప్తంగా గ్రేస్ సొసైటీ ఆధ్వర్యంలో వితంతువులకు చీరలు, దుప్పట్లను మంగళవారం పంపిణీ చేశారు. ఎంపీడీఓ రమాదేవి, ఎస్సై మధుబాబు, ఎంఈఓ దామాల పుల్లయ్య సంస్థ సెక్రటరీ ఫాస్టర్ ఎర్నెస్ట్ ఫాల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మోదుగు సుధీర్‌బాబు, ఫాస్టర్లు పాల్గొన్నారు.

కేసు నమోదు

చింతకాని: దాడి ఘటనలో వ్యక్తిపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. ఎస్సై నాగుల్‌మీరా తెలిపిన వివరాల ప్రకారం.. మండలపరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన వేల్పుల నర్సింహారావుపై పాతకక్షలు దృష్టిలో ఉంచుకొని అదే గ్రామానికి చెందిన రాజబోయిన వీరయ్య నర్సింహారావుపై గొడవపడి కర్రతో దాడి చేసి చంపుతానని బెదిరించాడు. ఈ మేరకు నర్సింహారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

ప్రార్థనలకు సిద్ధం..



నేటి క్రిస్మస్ వేడుకలకు చర్చిల ముస్తాబు

● విద్యుద్దీపాలు, స్టార్లతో అలంకరణ

క్రిస్మస్ వేడుకలకు చర్చిలు ముస్తాబయ్యాయి. చర్చిలను విద్యుద్దీపాలు, స్టార్లతో ప్రత్యేకంగా అలంకరించారు. పశువులపాకను ఏర్పాటుచేయడంతో మరింత ఆకర్షణీయంగా మారింది. బుధవారం క్రిస్మస్ పండుగ కావడంతో మంగళవారం అర్ధరాత్రి నుంచే ప్రార్థనలు ప్రారంభమయ్యాయి.

– సాక్షి నెట్‌వర్క్




తల్లాడ: విద్యుద్దీపాల కాంతులలో ఊర్ధుమాత చర్చి (ఇన్‌సెట్) 12 అడుగుల స్టార్



సత్తుపల్లిటౌన్ : పట్టణంలోని ఆర్‌సీఎం చర్చి



కొణిజర్ల: సీఎస్ఐ చర్చి...



సత్తుపల్లిరూరల్: బైబిల్‌మిషన్ చర్చిలో..



వైరారూరల్: విప్పలమడకలో సీఎస్ఐ చర్చి





వైరా: ఆర్సీఎం చర్చి, మంగళవారం రాత్రి 11 గంటలకు ప్రార్థనలు..

సెమీక్రిస్మస్ వేడుకలు..

మున్సిపాలిటీ కార్యాలయంలో..



వేడుకల్లో మాట్లాడుతున్న వక్త



సత్తుపల్లిరూరల్: చైతన్య టెక్నో స్కూల్‌లో..



తల్లాడ: నారాయణపురంలో..



ఎర్రుపాలెం: ములుగుమాడులో..



సత్తుపల్లిటౌన్: కేకేఆర్ ఆదిత్య పాఠశాలలో..

మధిర: పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. మున్సిపాలిటీ పాలకవర్గం కేక్ కట్ చేసింది. మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత జయాకర్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, వైస్ చైర్మన్ విద్యలత, కౌన్సిలర్లు కల్యాణి, అప్పారావు, మాధురి, నాగరాణి, మునుగోటి వెంకటేశ్వరరావు, లక్ష్మి, కట్టా గాంధీ, కో ఆప్షన్ సభ్యులు భరణి, రాఘవ రావు, డీఈ నరేష్ రెడ్డి, శ్రీనివాస్, శానిటరీ జవాన్ ఉద్దాండు, సిబ్బంది పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్: మండలంలోని గుడిపాడురోడ్ లోని చైతన్య టెక్నో స్కూల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో విద్యార్థులు శాంటాక్లాస్, ఏంజిల్ వేషాధారణలో ప్రత్యేక ప్రదర్శనలతో అలరించారు. ప్రిన్సిపాల్ వై.మురళీకృష్ణ, డైరెక్టర్లు ఆర్.సుజాత, ఆర్.రాకేష్, ఎం.రవికుమార్, జి.యేసుబాబు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

తల్లాడ: మండలంలోని నారాయణపురం గ్రామంలో కారుణ్య సోషల్ సర్వీస్ సొసైటీ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 150 మంది విద్యార్థులకు క్రిస్మస్ బహుమతులు సొసైటీ వ్యవస్థాపకులు జి.బాలరెడ్డి అందజేశారు. సంస్థ అధ్యక్షురాలు జి.ఝాన్సీ, ఉపదేశికులు డి.సంతోష్, తిరుపతమ్మ, నరేష్ పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలంలోని ములుగుమాడులో కాంగ్రెస్ అనుబంధ సంస్థ ఐఎన్‌టీయూసీ మండల కమిటీ ఆధ్వర్యంలో మిషన్ భగీరథ స్కీం కార్మికులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సంఘం నాయకులు నంద్రు ఆనందరావు, దుద్దుకూరి మారేష్, ఇనపనూరి సంపత్, గరికపాటి పాల్, మారాబత్తుల వెంకటేశ్వర్లు, చెన్నకేశవుల లక్ష్మణచారి, వెంకటకృష్ణ, నరేష్ తదితరులు ఉన్నారు.

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి పట్టంలోని డాక్టర్ కేకేఆర్ సీఎస్ఆర్ ఆదిత్య పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఆనందోత్సవాలతో క్రిస్మస్ జరుపుకోవాలి



సత్తుపల్లి: స్వీట్లు పంపిణీ చేస్తున్న సండ్ర

సత్తుపల్లి: క్రిస్మస్ పర్వదినాన్ని ఆనందోత్సవాలతో జరుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. ఈ మేరకు మంగళవారం సత్తుపల్లిలోని మౌంట్ కార్మెల్ చర్చిలో ఫాదర్ విజయ భాస్కర్‌కు స్వీట్లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఫాదర్ జాండీస్, చర్చి అధ్యక్ష, కార్యదర్శులు బోడా వెంకటేశ్వరరావు, ఆనంద్, ప్రకాష్, కృష్ణయ్య, దాసు, శ్రీరాం, దినేష్, కౌన్సిలర్ అద్దంకి అనిల్, రూత్ క్రిష్టియాన, మధు, కొత్తూరు ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

కల్లూరు/తల్లాడ: కల్లూరు, తల్లాడ మండల్లాలోని పలు చర్చిల పాస్టర్లకు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య స్వీటు ప్యాకెట్లు అందజేశారు. కల్లూరులో బీఆర్ఎస్ నాయకులు బొప్పన రామారావు, మాజీ జెడ్పీటీసీలు కట్టా అజయ్‌కుమార్, డాక్టర్ లక్కినేని రఘు, మేకల కృష్ణ, టీజీఎం డైరెక్టర్ పి.ఎనోష్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, నాయకులు రావిసూరి నారాయణ, లక్ష్మణరావు, కమ్లి, శ్రీనివాసరావు, కొరకొప్పు ప్రసాద్, రామారావు, జమలయ్య, అంజి, సీహెచ్ కిరణ్‌కుమార్, తల్లాడలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, దుగ్గిదేవర వెంకట్‌లాల్, దాసురావు, వెంకటేశ్వరరావు, శ్రీని వాస రెడ్డి, నాగేశ్వరరావు, చలపతిరావు, శ్రీనివాసరావు, మురళీధర్‌రావు, పాస్టర్లు శ్రీను, యాకోబు, ఎస్ఎస్ రెడ్డి, అశోక్, రామిరెడ్డి, ఈసూబ్ ఉన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

వైరారూరల్: మండలంలోని గరికపాడు గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ ఖేత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాసరి దానియేలు, దొడ్డా పుల్లయ్య, బొళ్ల గంగారావు, పల్లపు కొండలు, పమ్మి అశోక్, శీలం సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీమా కల్పించాలి

ముదిగొండ: భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించి, బీమా కల్పించాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు దాసోజు లక్ష్మాణాచారి అన్నారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు ఇరుకు నాగేశ్వరరావు, రాజోజు ఈశ్వారాచారీ, తదితరులు పాల్గొన్నారు.

చిరుజల్లులతో రైతుల్లో ఆందోళన..



వైరారూరల్: తడవకుండా ధాన్యంపై కప్పిన పట్టాలు



తల్లాడలో..

వైరారూరల్/ తల్లాడ/ ఏన్కూరు: వాతావరణంలో ఒక్కసారిగా మార్పు వచ్చి మంగళవారం ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై చిరుజల్లులు కురవడంతో అన్నదాతలు ఆందోళన చెందారు. ఇప్పటికే వరి కోతలు ఊపందుకోవడంతో పాటు, రైతులు తమ ధాన్యం రాశులను రహదారులు, కల్లాల వెంబడి ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ సమయాన వర్షం కురవడంతో ఆరుగాలం శ్రమించి పండించిన పంటను కాపాడుకునేందుకు ధాన్యం రాశులపై మీద పట్టాలు కప్పి జాగ్రత్తలు వహించారు. పత్తి చివర దశలో పక్వానికి వచ్చి తీసేందుకు సిద్ధగా ఉండగా పత్తి తీయకుండానే పొలంలోనే తడిసిపోయింది. దీంతో దూది నల్లగా మారి కాయకు బూజు వస్తుందని, మిర్చి పైరు పూత పిందె దశలో ఉన్న సమయంలో పూత రాలి తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉత్సవాలకు భారీగా తరలిరావాలి

కొణిజర్ల: ఈ నెల 26న ఖమ్మంలో నిర్వహించే సీపీఐ శత ఆవిర్భా ఉత్సవాలకు కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలిరావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు. మంగళవారం పార్టీ తనికెళ్ల కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 26న రెడ్ షర్టు వలంటీర్ల కవాతు నిర్వహించి అనంతరం భక్త రామదాసు కళాక్షేత్రంలో శతజయంతి సభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు యర్రా బాబు, తోట రామాంజనేయులు, పీవీ రావు, కవిడ వీరభద్రం, కొణపర్తి విష్ణుమూర్తి, యాసా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రైతు దినోత్సవం

తల్లాడ: మండలంలో మంగళవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మల్లవరం, నారాయణపురం, తల్లాడకు చెందిన పలువురు రైతులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు బెల్లంకొండ ఆంజనేయలు మాట్లాడుతూ.. రైతుల శ్రమకు వెలకట్టలేమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ కర్నాటి లక్ష్మారెడ్డి, జాయింట్ సెక్రటరీ దారా శ్రీనువాసరావు, డీసీ వేమిరెడ్డి వెంకటనారాయణరెడ్డి, వేమిరెడ్డి చిన్న కృష్ణారెడ్డి, యాచవరపు వెంకట్‌రెడ్డి, పాట్టేటి అంకిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

● డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



అధికారులకు సూచనలు చేస్తున్న భట్టి

వైరారూరల్: మండలంలోని స్నానాల లక్ష్మీపురం గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో నూతనంగా రూ.3.20 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. భట్టి స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురం గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం ఆవరణలో రూ. 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న అభిషేక్ మండపం, రూ. 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న కల్యాణవేదిక నిర్మాణాలను ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్‌తో కలిసి ఆయన మంగళవారం పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అభివృద్ధి పనులకు అడ్డుగా ఉన్న విద్యుత్ లైన్లను తక్షణమే మార్చాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అలారు ఆలమ ఆవరణలో స్నానపు గదులు, ఇతర పనులను వెంటనే ప్రారంభించి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఏసీపీ ఎంఏ.రహమాన్, విద్యుత్ శాఖ ఎస్ఈ సురేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, దొడ్డా పుల్లయ్య, మల్లు రామకృష్ణ, ఏదునూరి సీతారాములు, పమ్మి అశోక్ పాల్గొన్నారు.

కత్తెర పురుగు నివారణకు చర్యలు



రైతులకు సూచనలిస్తున్న ఏడీఏ

బోనకల్: మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు చర్యలు చేపట్టాలని మధిర ఏడీఏ స్వర్ణ విజయచంద్ర రైతులకు సూచించారు. మండలంలోని చొప్పకట్లపాలెం గ్రామంలో మంగళవారం కత్తెర పురుగు నివారణకు చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. తల్లి రెక్కల పురుగు లేతమొక్కలపై పెట్టిన గుడ్లు పగిలి లద్దెపురుగులుగా మారి గుంపులుగా ఆకుల మీద పత్రహరితాన్ని తింటూ రంధ్రాలు చేస్తాయన్నారు. మొక్కజొన్న ఆలస్యంగా విత్తుకుంటే పంటలో పురుగు ఉధృతి అధికంగా ఉంటుందన్నారు. అంతర్‌పంట లేదా కంచె పంటగా నేపియర్ గడ్డిని వేసుకుంటే ఉధృతి తగ్గుతుందన్నారు. విత్తనం విత్తిన వారం రోజులకు ఎకరం పొలంలో 8 నుంచి 10 లింగార్షక బుట్టలు అమర్చి పురుగు ఉధృతిని గమనించాలన్నారు. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు ఇమామెక్టిన్ మందును పిచికారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి మరీదు త్రివేణి,రైతులు పాల్గొన్నారు.

ఇళ్ల సర్వే వేగవంతం చేయండి



సర్వే వివరాలు తెలుసుకుంటున్న రాంబాబు

కొణిజర్ల: మండలంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సర్వే వేగవంతం చేయాలని సర్వే నియోజకవర్గ నోడల్ అధికారి, డీఎల్‌పీఓ ఎల్ రాంబాబు సూచించారు. మండలంలోని తనికెళ్లలో ఆయన మంగళవారం సర్వే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. యాప్‌లో లబ్ధిదారుల వివరాలు ఫోటోలు నిక్షిప్తం చేసే ప్రక్రియను పరిశీలించారు. అయితే సర్వర్‌లో లోపాల వల్ల ప్రక్రియ వేగవంతంగా జరగడం లేదని సర్వే సిబ్బంది తెలిపారు. సాధ్యమైనంత త్వరగా ప్రక్రియ పూర్తి చేసి లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఏ.రోజారాణి, పంచాయతీ కార్యదర్శి రవికుమార్, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

'దోచుకునేందుకే నూతన మార్కెటింగ్ విధానం'



నిరసన తెలుపుతున్న నాయకులు

వైరా: రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరకు చట్టం చేయకుండా కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు పంటలను దోచి పెట్టేందుకే నూతన మార్కెటింగ్ చట్టాన్ని తీసుకుని వచ్చిందని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు విమర్శించారు. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా మంగళవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక రింగ్‌రోడ్డు సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఫ్లకార్డులతో నిరసన తెలిపారు. అనంతరం మార్కెటింగ్ చట్టం జీఓ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్రం దొడ్డిదారిన రైతు వ్యతిరేక నల్లచట్టాలను తీసుకురావాలని చూస్తుందన్నారు. రైతు సంఘాలతో తక్షణమే కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతనిప్పు చలపతిరావు, రామారావు, శ్రీనివాసరావు, తోట నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ బొంతు సమత, మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు, శ్రీనివాసరావు, సాంబశివరావు, రామకృష్ణ, మధు, తదితరులు పాల్గొన్నారు.

ఎదురెదురుగా కార్లు ఢీ

వైరారూరల్: ఎదురెదురుగా వచ్చిన రెండు కార్లు ఢీకొన్న ఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. మండలంలోని స్టేజీ పినపాక సమీపాన హైలెవల్ వంతెన వద్ద తల్లాడ వైపు నుండి వస్తున్న కారు, వైరా నుంచి తల్లాడ వెళ్తున్న కారు ఎదురెదురుగా ఢీకొనగా రెండు వాహనాల్లో ప్రయాణిస్తున్న నలుగురు గాయపడ్డారు. అయితే, ఘటనా సమయాన ఎయిర్ బెలూన్లు తెరచుకోవడంతో పెను ప్రమాదం తప్పిందని తెలుస్తోంది. ఈమేరకు క్షతగాత్రులను 108 లో ఖమ్మం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అయితే, జాతీయ రహదారికి అనుసంధానంగా ఉన్న వంతెన వద్ద ప్రమాదం జరగడంతో రెండు కి.మీ. మేర ట్రాఫిక్ స్తంభించడంతో పోలీసులు చేరుకుని రాకపోకలను క్రమబద్ధీకరించారు.

రోడ్డు పక్కకు దూసుకెళ్లిన బస్సు

మధిర: మధిర నుండి ఖమ్మంకు మంగళవారం వెళ్తున్న ఆర్టీసీ బస్సుకు తృటిలో ప్రమాదం తప్పింది. కృష్ణాపురం–సిరిపురం దారిలో వాటర్ ట్యాంక్ సమీపాన బస్సు రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. అయితే, ఈ ఘటనలో ప్రయాణికులెవరికీ గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం వారికి మరో బస్సులో ఖమ్మం పంపించారు.

అభివృద్ధి పనులకు తీర్మానాలు



తీర్మానం చేస్తున్న దృశ్యం

కల్లూరు: కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు మంగళవారం ఏఎంసీ కార్యాలయంలో చైర్మన్ భాగం నీరజాదేవి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు తీర్మానాలు చేశారు. 2 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణానికి, శిథిలావస్థకు చేరుకున్న ప్రహరీ మరమ్మతులు, మార్కెట్‌యార్డ్ చుట్టూ సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటుకు పాలకవర్గ సభ్యులు తీర్మానం చేశారు. ఏఓ ఎం.రూప, కల్లూరు సొసైటీ అధ్యక్షుడు బోబోలు లక్ష్మణరావు, ఏఎంసీ కార్యదర్శి జగదీష్‌కుమార్, పంతులు, సూపర్‌వైజర్ సాత్విక, డైరెక్టర్లు పాల్గొన్నారు.